ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 09.11.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర హోం మంత్రి అమిత్ షా గుజరాత్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు.

2. ఎల్లుండి న్యూఢిల్లీలో జరిగే స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేస్తారు.

3. రష్యా, ఉక్రెయిన్, అమెరికా ప్రతినిధుల మధ్య అబుదాబిలో రేపటి నుంచి రెండు రోజుల పాటు చర్చలు జరగనున్నాయి.

4. తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, అండమాన్ నికోబార్ దీవులలో రేపటి వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

FUR. REV. AMIT-SHAH-GUJARAT-PROJECTS

కేంద్ర హోం మంత్రి అమిత్ షా గుజరాత్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు. గాంధీనగర్ లో వెయ్యి కోట్ల రూపాయలకు పైగా విలువైన 30 అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన జాతికి అంకితం చేశారు. శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ నేతృత్వంలో గుజరాత్‌లో సమగ్ర ఏర్పాట్లు అమలవుతున్నాయని తెలిపారు. గత ఏడేళ్లలో గాంధీనగర్ లోక్‌సభ నియోజకవర్గంలో 25 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తయ్యాయని,

పచ్చదనంతో కూడిన అభివృద్ధి చెందిన గాంధీనగర్‌ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే, 2028 డిసెంబర్ 31 నాటికి గుజరాత్‌ను పూర్తిగా మందు, మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మారుస్తామని అమిత్ షా స్పష్టం చేశారు.

NSD

PUNJAB-SOCIAL CRIME

పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న నిహూ వర్గాలు సామాజిక మాధ్యమాన్ని వేదికగా చేసుకుని, పంజాబ్ యువతను నేర కార్యకలాపాల వైపు ఆకర్షిస్తున్నాయని ఆ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ గౌరవ్ యాదవ్ తెలిపారు. చండీగఢ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇథియోపియాలో మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ గుర్‌విందర్ సింగ్ అఫ్రిదిని విజయవంతంగా దేశానికి రప్పించిన అనంతరం డీజీపీ ఈ వ్యాఖ్యలు చేశారు. పది నెలల పాటు ఇంటెలిజెన్స్ ఆధ్వర్యంలో 'ఆపరేషన్ షాహిద్' పేరుతో నిర్వహించిన అంతర్జాతీయ ఆపరేషన్ ద్వారా ఈ అరెస్ట్ సాధ్యమైందని వెల్లడించారు. యువత నేరాల బారిన పడకుండా రక్షించేందుకు తల్లిదండ్రులు, సమాజం కలిసికట్టుగా పనిచేయాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. తప్పుదారి పట్టిన యువతను కౌన్సెలింగ్, కుటుంబ సభ్యుల సహకారంతో తిరిగి జన జీవన స్రవంతిలోకి తీసుకురావడానికి పంజాబ్ పోలీసులు 'యువ సంజ్' పేరుతో ప్రత్యేక కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

NSD

PREZ-SURVEKSHAN AWARDS

ఎల్లుండి న్యూఢిల్లీలో జరిగే స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేస్తారు. స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్‌కు అంకితమైన ఈ అవార్డుల ప్రదానోత్సవానికి కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్, సహాయ మంత్రి తోఖన్ సాహు హాజరుకానున్నారు. 'స్వచ్ఛతా కీ నయీ పెహెల్- బఢాయే హాత్, కరేన్ సఫాయ్ సాథ్' ఇతివృత్తంతో ఈ 10వ విడత స్వచ్ఛ సర్వేక్షణ్ పూర్తయింది. 2016లో 73 పట్టణ స్థానిక సంస్థలతో ప్రారంభమైన ఈ సర్వే, ప్రస్తుతం 4 వేలకు పైగా నగరాలకు విస్తరించింది. ప్రజల ఫీడ్‌బ్యాక్, అర్బన్

రివర్ ఫ్రంట్స్, బహిరంగ మలమూత్ర విసర్జన నివారణ, పర్యాటక ప్రాంతాల పరిశుభ్రతతో పాటు మొత్తం 10 కీలక రంగాల్లోని 43 సూచికల ఆధారంగా పట్టణ స్థానిక సంస్థలను ఈసారి మూల్యాంకనం చేశారు.

NSD

RUSSIA-UKRAINE TALKS

రష్యా, ఉక్రెయిన్, అమెరికా ప్రతినిధుల మధ్య అబుదాబిలో రేపటి నుంచి రెండు రోజుల పాటు చర్చలు జరగనున్నాయి. ఫిబ్రవరి తర్వాత ఈ మూడు దేశాలు సమావేశం కావడం ఇదే మొదటిసారి. దాదాపు ఐదేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్ సంక్షోభాన్ని ముగించడమే ఈ చర్చల ప్రధాన లక్ష్యం. ఉక్రెయిన్ భూభాగంలో కొంత భాగం తమకు ఇవ్వాలని, నాటోలో ఉక్రెయిన్ సభ్యత్వ డిమాండ్‌ను విరమించుకోవాలని రష్యా డిమాండ్ చేస్తోంది. అయితే ఈ షరతులను ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ తిరస్కరించారు. కాల్పుల విరమణతో పాటు భవిష్యత్తులో జరిగే దాడుల నుంచి రక్షణ కోసం పటిష్టమైన భద్రతా హామీలు ఉండాలని ఆయన కోరుతున్నారు. అన్ని పార్టీల భద్రతా ఆందోళనలను పరిష్కరించేందుకు అమెరికా ఆచరణాత్మక ఏర్పాట్లపై దృష్టి పెట్టింది. అయితే ఈ చర్చల్లో ఐరోపా దేశాల భాగస్వామ్యంపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. ప్రస్తుత దశలో ఐరోపా దేశాలు పాల్గొనడాన్ని మాస్కో వ్యతిరేకిస్తోంది.

NSD

INDIA - LEBANON

భారత్, లెబనాన్ దేశాల మధ్య తొలి విదేశీ కార్యాలయ సంప్రదింపులు న్యూఢిల్లీలో జరిగాయి. ఈ సమావేశానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సెక్రటరీ శ్రీ ప్రియ రంగనాథన్, లెబనాన్ విదేశీ వ్యవహారాలు, వలసదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి జనరల్ అబ్దెల్ సత్తార్ ఇస్సా అధ్యక్షత వహించారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలోని రాజకీయ-భద్రత, ఆర్థిక, సామాజిక-సాంస్కృతిక రంగాలలోని అంశాలను సమీక్షించడంతో పాటు, వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్

పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఔషధ తయారీ రంగాల్లో సహకారాన్ని మరింత బలపరుచుకోవాలని నిర్ణయించారు. అలాగే ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై కూడా ఇరువర్గాలు చర్చించారు.

NSD

FISHSERMEN FREE

తమిళనాడు, తూత్తుకూడికి చెందిన 24 మంది మత్స్యకారులు మాల్దీవుల జైలు నుండి నిన్న విడుదలయ్యారు. అక్టోబర్ 1వ తేదీన అరేబియా సముద్రంలో చేపల వేటకెళ్లినప్పుడు అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించారనే కారణంతో మాల్దీవుల నేవీ వీరిని అరెస్టు చేసింది. విడుదలైన మత్స్యకారులను ప్రత్యేక విమానం ద్వారా తిరువనంతాపురానికి చేర్చారు. విమానాశ్రయంలో తమిళనాడు మత్స్యశాఖ అధికారులు వీరిని స్వాగతించి, వారి స్వస్థలాలకు సురక్షితంగా పంపించారు.

NSD

INS SURAT- ARRIVAL

భారత నావికాదళ షిప్ **INS** సూరత్ ఒమన్‌లోని మస్కట్‌కు చేరుకుంది. భారత్, ఒమన్ దేశాల మధ్య జరిగే 15వ ద్వైపాక్షిక సముద్ర వ్యాయామం 'నశీమ్ అల్ బహర్' లో పాల్గొనేందుకు ఈ నౌక నిన్న అక్కడకు చేరుకున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ విన్యాసాల అనంతరం భారత నావికా దళం, రాయల్ నేవీ ఆఫ్ ఒమన్ మధ్య గస్తీ నిర్వహించనున్నారు. హార్బర్, సీ ఫేజెస్‌లో జరిగే ఈ వ్యాయామంలో క్రాస్-డెక్ సందర్శనలు, ఆపరేషనల్ పరస్పర చర్యలు, క్రీడా కార్యక్రమాలు ఉంటాయి. దీనివల్ల ఇరు దేశాల నావికాదళ సిబ్బంది అనుభవాలను పంచుకోవడానికి, పరస్పర అవగాహనను పెంపొందించుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది.

NSD

COP31 CLIMATE SUMMIT

టర్కీలో COP-31 వాతావరణ శిఖరాగ్ర సదస్సు ప్రారంభమైంది. వాతావరణ సంక్షోభం మరింత తీవ్రమవుతున్నందున, గ్లోబల్ వార్మింగ్‌ను అరికట్టడానికి దేశాలు చాలా వేగంగా చర్యలు తీసుకోవాలని ప్రపంచ నాయకులు పిలుపునిచ్చారు. ప్రపంచం ప్రస్తుతం యుద్ధాలు, పెరుగుతున్న ధరలు, కృత్రిమ మేధస్సు వంటి ఇతర ప్రధాన సమస్యలను

ఎదుర్కొంటున్నప్పటికీ, భూమిని పరిరక్షించడం అత్యున్నత ప్రాధాన్యతగా ఉండాలని నాయకులు నొక్కి చెప్పారు. ప్రస్తుత పురోగతి చాలా నెమ్మదిగా ఉందని ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పు ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ సైమన్ స్టియెల్ హెచ్చరించారు. ప్రపంచం 1.5 డిగ్రీల సెల్సియస్ వార్మింగ్ పరిమితిని దాటేసే దిశగా సాగుతోందని యూఎన్ నివేదిక పేర్కొంది. శక్తివంతమైన ఎల్ నినో కారణంగా 2026 అత్యంత వేడి సంవత్సరాలలో ఒకటిగా మారుతోందని, పశ్చిమ ఐరోపాలో తీవ్రమైన వడగాల్పులు, నేపాల్‌లో ఘోరమైన హిమానీనదం కూలిపోవడం వల్ల 1,450 మందికి పైగా మరణించడం వంటి తీవ్ర పరిణామాలు చోటుచేసుకున్నాయని ఈ నివేదిక వెల్లడించింది.

NSD

INDIA- EU- REVIEW MEETING

భారత్, యూరోపియన్ యూనియన్ తమ వ్యూహాత్మక భాగస్వామ్య ఏడో సమీక్ష సమావేశాన్ని ఈరోజు న్యూఢిల్లీలో నిర్వహించాయి. ఇరు దేశాల మధ్య సంయుక్త కాంప్రెహెన్సివ్ స్ట్రాటజిక్ అజెండా అమలు పురోగతిని, భాగస్వామ్యంలోని సమగ్ర అంశాలను ఈ సమావేశంలో సమీక్షించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సెక్రటరీ సిబి జార్జ్, ఈయూ డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఫర్ జియోఎకనామిక్స్ అండ్ ఇంటర్ ఇన్‌స్టిట్యూషనల్ ఇష్యూస్ మాట్టి మాసికాస్ సంయుక్తంగా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో భారత్-ఈయూ ఉచిత వాణిజ్య ఒప్పందంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, సరఫరా గొలుసులు, ఆర్థిక భద్రత, హరిత పరివర్తన, కీలక సాంకేతికతలు, పరిశోధన, కనెక్టివిటీ, ప్రజల మధ్య పరస్పర సంబంధాలపై విస్తృతంగా చర్చించారు.

NSD

MEN'S CRICKET

భారత్, న్యూజిలాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్ లో భాగంగా రేపు హామిల్టన్‌లోని సెడ్డన్ పార్క్ లో మూడో మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రేపు ఉదయం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఇప్పటికే భారత్ తొలి రెండు మ్యాచ్‌లలో విజయం సాధించి

2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది. ఈ మూడో మ్యాచ్‌లోనూ గెలిస్తే భారత్ సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది. అలాగే సిరీస్‌లోని నాల్గవ వన్డే శుక్రవారం జరుగుతుంది.

NSD

DAY IMD-WEATHER

తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, అండమాన్ నికోబార్ దీవులలో రేపటి వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్, కేరళ, మాహె, లక్షద్వీప్‌లలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. కాగా, బంగాళాఖాతంలో ఈనెల 13న మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అనంతరం ఇది 17వ తేదీ నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉందని పేర్కొంది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురవచ్చని పేర్కొంది.

NSD

TAPAN DP-I 09.11.2026

PREZ-SURVEKSHAN AWARDS

President Droupadi Murmu will confer Swachh Survekshan Awards 2025-26 at a ceremony in New Delhi on Wednesday. These awards honour India's cleanest cities, celebrating their outstanding contributions to Swachh Bharat Mission-Urban. Housing and Urban Affairs Minister Manohar Lal, and Minister of State of the Ministry Tokhan Sahu will be present on the occasion. The Ministry of Housing and Urban Affairs said that the Swachh Survekshan 2025-26 awards serve as a celebration of the collective achievements of cities and States in the past decade and a renewed commitment to sustain on-ground achievements. The Ministry informed that the 10th edition of the Swachh Survekshan on the theme of 'Swachhata Ki Nayi Pehel- Badhayein Haath, Karein Safai Saath' has been successfully completed.

Swachh Bharat Mission-Urban's flagship cleanliness assessment, Swachh Survekshan has grown from 73 Urban Local Bodies in 2016 to more than four thousand cities in its latest edition. Swachh Survekshan

2025-26 has introduced several key enhancements, including greater emphasis on citizen feedback, expanded coverage of Urban River Fronts, and focused indicators on prevention of open defection and open urination, cleanliness of tourist and heritage hotspots, and behaviour change initiatives in schools. As part of the 10th edition of Swachh Survekshan, Urban Local Bodies were evaluated across 43 indicators spanning 10 key assessment areas. This includes segregation, collection and transportation of waste, solid waste management, access to sanitation, overall welfare of sanitation workers and citizen feedback and grievance redressal.

<><>RISHU/DIPENDRA/1359 HRS

SANJIO EP-I 9.11.2026

INDIA- EU- REVIEW MEETING

India and European Union today reviewed the full spectrum of the their partnership and progress in implementing the Joint Comprehensive Strategic Agenda. The 7th India- EU strategic partnerahip review meeting was held in New Delhi today. It was co-chaired by the Secretary (West) in the External Affairs Ministry Sibi George and Deputy Secretary-General for Geoeconomics and Interinstitutional Issues of the European Union Matti Maasikas. During the meeting, discussions covered trade and investment including the India-EU Free Trade Agreement, supply chains, economic security, clean transition, critical technologies, research and connectivity, as well as talent mobility and people-to-people exchanges.

SHIVANG/ 1709

TAPAN:: KAMINI DP-I 09.11.2026

FUR. REV. AMIT-SHAH-GUJARAT-PROJECTS

Union Home and Cooperation Minister Amit Shah today inaugurated and laid the foundation stones for several infrastructure projects in Gujarat. In his Gandhinagar Lok Sabha constituency, he dedicated and laid the foundation stones for thirty development projects worth over one thousand crore rupees. Speaking at the event, Mr Shah recalled his old memories. He said that very few people would know that my career as a social leader started from the hill of Ramapir. He said that under the leadership of Prime Minister Narendra Modi and Chief Minister Bhupendra Patel, comprehensive arrangements are being implemented across Gujarat. Mr. Shah stated that

development works worth 25,000 crores rupees have been completed in the Gandhinagar Lok Sabha constituency over the past seven years. He added that the goal for the coming days is to fulfill the vision of a green and developed Gandhinagar Lok Sabha constituency.

AMIT SHAH-BYTE

Union Minister Amit Shah stated that Gujarat will be made completely free of intoxicants before December 31st December 2028.

<><><> **Dr. Chirag Bhoraniya, Ahmedabad/MAIL/1355 HRS**

SANJIO EP I 9.11.26

INDIA - LEBANON

India and Lebanon have reviewed the entire gamut of bilateral relations and discussed ways to further strengthen it across political-security, economic and socio-cultural pillars. The first India-Lebanon Foreign Office Consultations was held at New Delhi today. It was co-chaired by Secretary (CPV & OIA) in External Affairs Ministry, Sripriya Ranganathan and Secretary-General of lebanese Ministry of Foreign Affairs and Emigrants, Abdel Sattar Issa. Both sides identified cooperation in trade and investment, digital public infrastructure and pharmaceuticals, as priorities. They also discussed regional and international issues of mutual interest.

<><>Suparna/1519

SANJIO EP - II 9.11.2026

MEN'S CRICKET

In Men's Cricket, India will take on hosts New Zealand in the third One Day International of the five-match series at Seddon Park in Hamilton, tomorrow. The match is scheduled to begin at 7:30 AM Indian Standard Time. India has already won the first two games of the five-match series, so they only need one more win to claim the overall series. The 4th ODI between India and New Zealand is scheduled for Friday.

<><>VISHAL/NET/1748

TAPAN DP-I 09.11.2026

DAY IMD-WEATHER

The India Meteorological Department (IMD) has forecast heavy

rainfall over Tamil Nadu, Puducherry, Karaikal and Andaman and Nicobar Islands till tomorrow. IMD said that Andhra Pradesh, Kerala, Mahe and Lakshadweep will experience thunderstorms accompanied with lightning and gusty winds during the same period. The Met Department has said that Eastern parts of the country will experience gradual fall in maximum temperature by two to three degree Celsius over the next three days.

Meanwhile, the weather agency has forecast partly cloudy sky and moderate fog at most places in Delhi tomorrow morning. Further, the air quality in Delhi-NCR continues to remain in the very poor category. According to the Central Pollution Control Board, Delhi's Air Quality Index was recorded at 360 as of 1 PM. An Air Quality Index between 0 and 50 is considered good, 51 and 100 satisfactory, 101 and 200 moderate, 201 and 300 poor, and 301 and 400 very poor. An AQI between 401 and 500 is considered severe.

<><>RISHU/ANUPAM/1310 HRS

SANJIO EP-I 09.11.2026

INS SURAT- ARRIVAL

Indian Naval Ship (INS) Surat arrived at Muscat, Oman to participate in the 15th edition of the bilateral maritime exercise Naseem Al Bahr. INS Surat arrived yesterday to participate in the exercise. Ministry of Defence said that the exercise will be followed by a Coordinated Patrol between the Indian Navy and the Royal Navy of Oman. It said that the exercise will comprise professional activities during the harbour and sea phases including cross-deck visits, operational interactions and sporting events. These activities will provide opportunities for personnel of both Navies to exchange experiences and best practices, enhance interoperability and foster greater mutual understanding. The Ministry said that the port call underscores the strong and enduring maritime partnership between India and Oman, founded on longstanding ties between the two nations.

<<<>>> SHIVANG/ 1648

TAPAN:: KAMINI DP-I 09.11.2026

PUNJAB-SOCIAL CRIME

Punjab Police Director General Gaurav Yadav has said that Pakistan-based intelligence operatives are using social media to recruit youth from Punjab for criminal activities. Addressing a press conference in Chandigarh

yesterday, he said criminals are increasingly using social media to lure and recruit young people into organised crime. The DGP was speaking after the successful deportation of fugitive gangster Gurwinder Singh Afridi from Ethiopia. He said the deportation was carried out following a ten-month-long intelligence-led international manhunt under Operation SHAHID.

(DGP BYTE)

Mr Yadav appealed to parents and society to work together to protect the youth from falling into criminal activities. He said Punjab Police is also running a special community policing initiative, Yuva Sanjh, to bring misguided youth back into the mainstream through counselling and family involvement.

<><>**RAJESH**

BALI/JALANDHAR/MAIL/1317 HRS

SANJIO EP - II 9.11.2026

COP31 CLIMATE SUMMIT

The COP31 climate summit has started in Turkey today. World leaders at the meeting urged countries to act much faster to stop global warming, warning that the climate crisis is getting worse. Even though the world is currently facing other major problems like wars, rising prices, and the rapid growth of artificial intelligence, leaders emphasized that protecting the planet must remain a top priority. UN Climate Change Executive Secretary Simon Stiell warned that current progress is far too slow, a concern underscored by a UN report showing that the world is on track to overshoot the critical 1.5°C warming threshold. Driven by a powerful El Niño, 2026 is shaping up to be one of the hottest years on record, marked by severe heatwaves in Western Europe and a catastrophic glacier collapse in Nepal that killed over 1,450 people.

<><> VISHAL/PTI/1759

SANJIO:: KAMINI EP-I 09.11.2026

FISHSERMEN FREE

Twenty four fishermen hailing from Thoothukudi were released from Maldives prison yesterday. They were arrested by the Maldives Navy for trespassing into international waters while fishing at Arabian Sea on October 1st. Fishermen were sent by a flight to Thiruvananthapuram. The

officials of Tamil Nādu Fisheries Department received the fishermen at the airport and sent them to their native places. **<><><>**

Joy/Chennai /MAIL/1512

TAPAN DP-II 09-11-2026

RUSSIA-UKRAINE TALKS

Russian, Ukrainian and US negotiators are set to hold two-day talks in Abu Dhabi from tomorrow, marking their first meeting since February, with the aim of ending the nearly five-year-long conflict in Ukraine. Security guarantees are expected to dominate the discussions, amid continuing hostilities and intensified missile and drone attacks by both sides. Russia is demanding territorial concessions from Ukraine and an end to its NATO membership demand. However, Ukrainian President Volodymyr Zelenskyy has rejected these conditions, insisting on a ceasefire and firm security guarantees against future aggression. The United States is seeking practical arrangements to address the security concerns of all parties. Meanwhile, European participation remains contentious, with Moscow opposing their involvement at this stage.

<><><>GAURAV/NET/1126 HRS